పట్టణంలో కోతుల బెడద

- గుంపులుగా సంచరిస్తూ దాడులు
- బయటకు వెళ్లాలంటే భయపడుతున్న పట్టణవాసులు
- పట్టించుకోని అధికారులు


పట్టణంలో ఓ ఇంటిపై గుంపుగా కూర్చున్న కోతులు

పరకాల : గుంపులుగా సంచరిస్తున్న కోతులతో పరకాల పట్టణ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో కోతులను పట్టించడం జరుగుతుందని ఓ వైపు చెబుతున్నప్పటికీ మరోవైపు పట్టణంలో కోతుల వీరంగం పెరిగిపోతుంది. తెల్లవారితే చాలు గుంపులుగా తరలివెళ్తున్న కోతులు ఇళ్లలోకి చొరబడుతున్నాయి. ఏవరైనా వాటిని అడ్డుకోవడమో, బెదిరిస్తేనో దాడులకు తెగబడుతూ గాయపరుస్తున్నాయి. పెంకుటిళ్లపై గుంపులుగా దుంకుతుండడంతో అవి ధ్వంసం అవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. కొంత మంది పట్టణ ప్రజలు ఇళ్ల మధ్యంలో గల ఖాళీ స్థలాల్లో కూరగాయలు సాగు చేసుకుంటే కోతులు గుంపులుగా వెళ్లి దాడులకు దిగుతూ కూరగాయలను తింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కూరగాయల మార్కెట్ నుంచి వడ్లవాడ వరకు రహదారుల వెంబడి మకాం వేస్తూ దారి వెంట ఏవరైనా పండ్లు, కూరగాయలతో నడుచుకుంటూ వెళ్లే దాడి చేసి ఎత్తుకెళ్తున్నాయని స్థానికులు మొరపెట్టుకుంటున్నారు.

ఇంటి నుంచి బయటకు రాలేకపోతున్నాం



బస్టాండ్ వద్ద కొబ్బరి బొండాల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. తెల్లవారుజామున ఇంటి దగ్గర బండి పెట్టుకునే చోట కోతుల బెడద తప్పడం లేదు. చేతిలో ఏ వస్తువు ఉన్న లాక్కేలుతున్నాయి. ఏటు నుంచి వచ్చి దాడి చేస్తాయోనని బయపడుతూ రోడ్డెక్కుతున్నాం.
- యాకుబీ, పరకాల

విద్యుత్, కేబుల్ టీవీ వైర్ల ధ్వంసం
కోతుల చిలిపిచేష్టలతో పట్టణంలోని కేబుల్ వైర్లు, విద్యుత్ వైర్లు ధ్వంసం చేయడంతో కేబుల్ ఆపరేట్లు, విద్యుత్ సరఫరా అంతరాయం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజు కోతులతో అవస్థలు పడాల్సి వస్తుందని, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు పట్టణవాసులు కోరుతున్నారు.

క్లుప్తంగా

గంజాయి పట్టివేత



ఎల్కతుర్తి : మండల కేంద్రం నుంచి గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు పట్టుబడినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక బస్టాండ్ సమీపంలో పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా టీఎస్ 03ఈవీ 8512 నంబరు గల ద్విచక్ర వాహనంపై హనుమకొండకు చెందిన జలీస్ అహ్మద్‌ఖాన్.. ఉదయ్ కిరణ్(చిన్న) వద్ద నుంచి 240 గ్రాముల గంజాయి కొనుగోలు చేస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఉదయ్‌కిరణ్ కోసం గాలిస్తున్నట్లు పేర్కొన్నారు.

వనమహోత్సవంలో భాగస్వాములు కావాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

హన్మకొండ అర్బన్ : వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో గ్రీన్‌ల్యాండ్ ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు, కోఆర్డినేటర్ డాక్టర్ ఆచార్య రవికుమార్ రూపొందించిన 'స్మృతి వనం-గ్రీన్ ల్యాండ్ ప్రాజెక్ట్' పోస్టర్‌ను ఆవయన ఆవిష్కరించారు. భవిష్యత్ తరాలకు పర్యావరణంపై అవగాహన పెంపొందించేలా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

నర్సింహారెడ్డికి బెస్ట్ ఫార్మాస్యూటికల్ అవార్డు

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ వై.నర్సింహారెడ్డి న్యూఢిల్లీలోని ఫార్మ్‌లోక్ సంస్థ నుంచి ప్రొఫెసర్ అంబికానందన్ మిశ్రా మెమోరియల్ బెస్ట్ ఫార్మాస్యూటికల్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డును న్యూఢిల్లీలో అక్టోబర్ 5న నిర్వహించిన నేషనల్ ఫార్మా సమ్మిట్ 2025 కార్యక్రమంలో ప్రకటించటంతో పాటు ఆ అవార్డును నర్సింహారెడ్డికి అందజేశారు. నర్సింహారెడ్డిని బోధన, బోధనేతర, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం బీఓఎస్‌గా రాధిక

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా ఆ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్.రాధికను నియమిస్తూ మంగళవారం రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. రెండేళ్లపాటు చైర్మన్‌గా ఆమె బాధ్యతలను నిర్వర్తించనున్నారు. వీసీ రాధికకు ఉత్తర్వులు అందజేశారు.

అనితారెడ్డికి ఇంటర్నేషనల్ పీస్ అవార్డు

కేయూ క్యాంపస్ : అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ యూ నివర్సిటీ పాలకమండలి సభ్యురాలు, వరల్డ్ వైజ్ కస్టమర్ రైట్స్అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ కె అనితారెడ్డికి ఆంధ్రప్రదేశ్‌లోని ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ ఇంటర్నేషనల్ పీస్ అవార్డును ఎంపికచేసి అందజేసింది. 30 ఏళ్లుగా ఆమె చేస్తున్న సామాజిక సేవలకు ఈ అవార్డుకు ఎంపిక చేశామని మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి మంగళవారం తెలిపారు.

వీసీని కలిసిన విద్యాకళాశాల ప్రిన్సిపాల్



కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీలోని విద్యా కళాశాల ప్రిన్సిపాల్ అండ్ విభా గం అధిపతిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ నల్లాని శ్రీనివాస్ మంగళవారం కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డిని, రిజిస్ట్రార్ రామచంద్రంను వేర్వేరుగా కలిసి పూలబొకేలను అందజేశారు. తనను ప్రిన్సిపాల్‌గా నియమించినందుకు వీసి,రిజిస్ట్రార్‌లకు కృతజ్ఞతలు తెలి పారు. ఆయన వెంట కేయూ పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్, జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ మల్లేశ్వర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ కోలశంకర్ ఉన్నారు.

మెట్టుగుట్ట మాజీ డైరెక్టర్ మృతి

కాజీపేట : మెట్టుగుట్ట మాజీ డైరెక్టర్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మడికొండకు చెందిన మూల వీరస్వామి గతంలో మెట్టుగుట్ట డైరెక్టర్‌గా పనిచేశాడు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందగా మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన భౌతిక కాయానికి ప లువురు పూలమాలలు వేసి నివాళులర్పించా రు. మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, మెట్టుగుట్ట మాజీ చైర్మన్ పైడిపాల రఘుచందర్, వస్కుల శంకర్, బైరి లింగమూర్తి, దువ్వ వి జయ్, రసజ్ఞ, పాల్గొన్నారు.

దాడికి యత్నించిన న్యాయవాదిని శిక్షించాలి


ఆత్మకూరు : నిరసన తెలుపుతున్న నాయకులు


శాయంపేట : అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

ఆత్మకూరు : సుప్రీం కోర్టులో సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై దాడికి యత్నించిన న్యాయవాదని కఠినంగా శిక్షించాలని కోరుతూ డీఎస్పీ, డీబీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ (ధర్మసమాజ్ పార్టీ) జిల్లా కన్వీనర్ మైదాన్ రవి, డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేశ్ మాట్లాడుతూ.. నిందితుడిని ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి కఠిన శిక్ష పడేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో మనుధర్మాన్ని తిరిగి స్థాపించాలన్న కాషాయ శక్తుల కుట్ర కొనసాగుతుందని ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు ఐక్యంగా నిలిచి కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేశ్, డీబీఎఫ్ జిల్లా నాయకుడు మోరే ఐలయ్య, నాయకులు నాగరాజు, ప్రభాకర్, మహేందర్, చిన్ని భిక్షపతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై దాడికి యత్నించిన న్యాయవాదిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు ఐలయ్య, సాంబయ్య, భాస్కర్, దేవయ్య, సుమన్, ప్రభాకర్, సాంబయ్య, పైడి తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీ.ఆర్.గవాయ్‌పై దాడికి యత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని భీమదేవరపల్లి మండలానికి చెందిన న్యాయవాది మధుకర్ మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ ఘటన దేశ న్యాయ వ్యవస్థ గౌరవం, రాజ్యాంగ పరిరక్షణపై జరిగిన దాడిగా చూడాల్సిన అవసరం ఉందని తెలిపారు. వెంటనే స్పందించి న్యాయ వృత్తికి రక్షణ ఉందని భరోసా కల్పించాలని కోరారు.

స్థానిక ఎన్నికల్లో గెలిపించాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి భిక్షపతి


మాట్లాడుతున్న భిక్షపతి

కమలాపూర్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి కోరారు. కమలాపూర్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు, యువత అండగా నిలవాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్యం, నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు చేస్తున్నామని అననారు. ఏ సమస్య వచ్చినా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సీపీఐ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తోందని, అభ్యర్థులను గెలిపించాలని కోరారు. స్నేహ పూర్వకంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా సీపీఐకి కొన్ని స్థానాలు కేటాయించి తమ అభ్యర్థుల గెలుపునకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్, మండల కార్యదర్శి నకీర్త ఓదెలు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్, నాయకులు రాములు, లక్ష్మణ్, రాంమూర్తి, బాలరాజు, మనోహర్, లక్ష్మి, శిరీషతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఈ-పాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలి

- పరకాల ఏడీఏ జగదీశ్వర్‌రెడ్డి


ఊరుగొండలో రికార్డులు పరిశీలిస్తున్న ఏడీఏ జగదీశ్వర్‌రెడ్డి

దామెర : ఈ-పాస్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రయించాలని పరకాల వ్యవసాయ సహాయ సంచాలకుడు(ఏడీఏ) జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఊరుగొండ ఎరువుల దుకాణాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాకు వివరాలు, రికార్డులు పరిశీలించి దుకాణాదారుడికి పలు సూచనలు చేశారు. అనంతరం ఏడీఏ మాట్లాడుతూ.. డీలర్లు ఈ-పాస్ మిషన్ ద్వారా ఎరువులు విక్రయించాలని అన్నారు. ఎరువులు, విత్తనాలు, పెస్టిసైడ్స్‌లో నకిలీకి చోటు లేదన్నారు. ప్రతి రైతులకు రసీదు ఇవ్వాలని అన్నారు. ఎరువుల వివరాలను స్టాక్ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. నిబంధనలు పాటించని డీలర్లపై చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏఓ అల్లె రాకేశ్, ఏఈఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్

- బీజేపీ మండల అధ్యక్షుడు రామకృష్ణ


మాట్లాడుతున్న రామకృష్ణ

శాయంపేట : బాకీ కార్డులు, ధోకా కార్డుల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు పూనుకున్నాయని బీజేపీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ఓట్లను దండుకునేందుకే ఇరు పార్టీలు కొత్త నాటకాలకు తెరలేపాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని, ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు చెప్పారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జమీల్ సేవలు అభినందనీయం

న్యూశాయంపేట : భారతీయ జీవిత బీమా సంస్థలో సీనియర్ బిజినెస్ అసోసియేట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా జమీల్ అహ్మద్ చేసిన సేవలు అభినందనీయమని ఎల్ఐసీ వరంగల్ డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ గోపాలకృష్ణ అన్నారు. ఇటీవల పదవీ విరమణ పొందిన జమీల్ అహ్మద్‌ను మంగళవారం వరంగల్‌లో ని ఓ సమావేశ హాల్‌లో తోటి ఉద్యోగులు ఏజెంట్స్ ఏర్పాటు చేసిన సన్మాన సభలో గోపాలకృష్ణ ము ఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. డీఓగా 600కు పైగా ఏజెంట్స్‌ను నియమించి సంస్థ ఎదుగుదలకు దోహదం చేశారని కొనియాడారు.

దివ్యాంగులను పాఠశాలలో చేర్పించాలి



ఐనవోలు : దివ్యాంగులను పాఠశాలలో చేర్పించాలని కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ (సీఎంఓ) బద్దం సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ పులి ఆనందం ఆధ్వర్యంలో ఆయన ఒకటోవ తరగతి విద్యార్థిని పోలెపాక సోనాకు వీల్ చైర్, టీఎల్ఎం కిట్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంగవైకల్యం శరీరానికే కాని మనసుకు కాదన్నారు. హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు, సారయ్య, లక్ష్మి, విజయ, అశోక్, ఐఈఆర్‌పీ భవన్ కుమార్, వసంత, రేవతి పాల్గొన్నారు.

బీమా డబ్బుల అందజేత



ఐనవోలు : మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన పాము సాంబయ్య ఇటీవల మృతిచెందారు. అయితే మృతుడు శ్రీషిరీడిసాయి పురుషుల పొదుపు సంఘంలో సాధారణ బీమా కలిగి ఉన్నాడు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులైన నామినీలకు మంగళవారం రూ.80 వేలు బీమా డబ్బులు అందించినట్లు సమితి, సంఘం అధ్యక్షుడు బిల్లా అమరేందర్‌రెడ్డి, ఎండీ.అక్బర్, సంఘం పాలకవర్గ సభ్యులు, గణకులు తెలిపారు.

రేణుకాఎల్లమ్మ గుడి నిర్మాణానికి విరాళం



ఆత్మకూరు : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన రేణుకాఎల్లమ్మ గుడి నిర్మాణానికి వంగాల సీతారామరెడ్డి, భగవాన్‌రెడ్డి సోదరులు రూ. 20వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా వారికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

గుడుంబా పట్టివేత

శాయంపేట : మండలంలోని సూర్యనాయక్‌తండా గ్రామంలో 18 లీటర్ల గుడుంబాను పట్టుకుని వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై జక్కుల పరమేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం .. సూర్యనాయక్‌తండాలో మంగళవారం సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన బానోతు వసంత తన ఇంటి వద్ద గుడుంబా విక్రయిస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. దీంతో దాడులు నిర్వహించగా 18 లీటర్ల గుడుంబా లభించిందని, స్వాధీనం చేసుకుని వసంతను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. దాడుల్లో ఏఎస్సై కుమారస్వామి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ప్రతిఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలి



శాయంపేట : ప్రతిఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండడంతో పాటు ఈ-కేవైసీ అప్డేట్ చేసుకోవాలని ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ అనంతరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ కౌన్సిలర్ మారెపల్లి క్రాంతికుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఆయన హాజరై మాట్లాడుతూ.. ప్రైవేట్ బ్యాంకుల వద్ద అధిక వడ్డీతో రుణాలు తీసుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడొద్దని అన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో లావాదేవీలు కొనసాగించాలని, తద్వారా అధిక వడ్డీ నుంచి విముక్తి పొందవచ్చని అన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వ్యక్తిగత ప్రమాద బీమా, ఆరోగ్య బీమాను ప్రతి ఖాతాదారుడు కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మారెపల్లి విజయ్‌కుమార్, రాజు, సుధాకర్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఓటు చోరీతోనే అధికారంలోకి బీజేపీ

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు


ఓటు చోరీపై పోరాటానికి మద్దతుగా సంతకాలను సేకరిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

శాయంపేట : ఓట్లు చోరీ చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పీఎం అయ్యారని, బీజేపీ అధికారంలోకి వచ్చిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రారంభించిన ఓటు చోరీపై పోరాటానికి మద్దతుగా సంతకాల సేకరణను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఓటు చోరీతోనే బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిందని, అలాంటి మోసాలకు పాల్పడే తెలంగాణలో ఎనిమిది ఎంపీ సీట్లను గెలిచిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామంలో కనీసం 100 సంతకాలు సేకరించి దేశంలో ఓటు హక్కును, ప్రజాస్వామ్య విలువను కాపాడేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

బోయ కమ్యూనిటీ హాల్‌లో వాల్మీకి జయంతి
మండల కేంద్రంలోని బోయ కమ్యూనిటీ భవనంలో మంగళవారం జరిగిన బోయ వాల్మీకి జయంతి వేడుకలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బోయ వాల్మీకి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి


ఆత్మకూరు : పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి


శాయంపేట : ఎన్నికలపై శిక్షణ ఇస్తున్న శిక్షకులు

- అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

ఆత్మకూరు : స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా పాఠశాలలో ఎన్నికల సామగ్రి రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కోసం వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో వసతులు అనుకూలంగా ఉన్నందున ఇక్కడే ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే జెడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించారు. వంట చెరుకుతో కాకుండా ప్రభుత్వం అందిస్తున్న గ్యాస్ స్టవ్‌పై వంట చేయాలని భోజన కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వాసంతి, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ట్రైనీ ఆర్డీఓ రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై శిక్షణ
కమలాపూర్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని ఎంపీడీఓ గుండె బాబు సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఎన్నికల విధులపై పీఓలు, ఏపీఓలు, ఆర్వోలు, ఏఆర్వోలకు నిర్వహించిన రెండో విడత శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం శిక్షకులు తిరుపతిరెడ్డి, శ్రీపాల్‌రెడ్డి ఎన్నికలు ఏ విధంగా నిర్వహించాలి, ఎన్నికల నియమావళి, ఎన్నికల సిబ్బంది విధులు తదితర అంశాలపై ఎన్నికల సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎంపీఓ చేతన్‌కుమార్‌రెడ్డి, ఎంఈఓ శ్రీధర్, పీఓలు, ఏపీఓలు, ఆర్వోలు, ఏఆర్వోలు పాల్గొన్నారు.

శాయంపేట : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేలా రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు చూడాలని ఎంపీడీఓ ఫణిచంద్ర అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో స్థానిక సంస్థల ఎన్నికలపై రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు, ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కల్పించారు. శిక్షకులు రామన్న, నరేందర్‌రెడ్డి, ఎంపీఓ రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య


మాట్లాడుతున్న ఉప్పలయ్య

పరకాల : ఎగుమతి, దిగుమతిల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కోట్ల రుపాయాల ఆదాయం వస్తున్నా హమాలీ కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య, ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. పట్టణంలో మంగళవారం హమాలీ కార్మికుల మండల మహా సభ జరిగింది. ఈ సందర్భంగా వారు హాజరై మాట్లాడుతూ.. జిల్లాలో సిమెంట్, ఐరన్, ఇతర దుకాణాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఏలాంటి హక్కులు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక్కో కార్మికుడు 10 నుంచి 12 గంటల వరకు వెట్టిచాకిరీ చేయడం బాధకరమని అన్నారు. దీంతో శారీరకంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొవడంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు తప్పడం లేదని అన్నారు. ప్రభుత్వం హమాలీ కార్మికుల సంక్షేమానికి బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు 50 సంవత్సరాలు దాటిన వారికి నెలకు రూ.10 వేల పెన్షన్, హమాలీ కార్మికుడు అనారోగ్య పరంగా, ప్రమాదవశాత్తుగా మృతిచెందితే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు కమల్, సదానందం, రమేశ్, నర్సయ్య పాల్గొన్నారు.

పల్స్‌పోలియోను జయప్రదం చేయాలి

- మెడికల్ ఆఫీసర్ మహేంద్రన్


మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ మహేంద్రన్

దామెర : పల్స్‌పోలియోను జయప్రదం చేయాలని స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేంద్రన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ.. ఈనెల 12న (ఆదివారం) పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గల 5 సంవత్సరాల్లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కీటక జనీత వ్యాధులపై గ్రామాల్లో చైతన్యం కల్పించాలన్నారు. డ్రై డేను పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. సమావేశంలో ఎంపీహెచ్ఈఓ అశోక్ బాబు, సూపర్‌వైజర్ శ్రీకాంత్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అల్లర్లు సృష్టిస్తే చట్టపరంగా కఠిన చర్యలు

- సీఐ రంజిత్‌రావు
- రౌడీషీటర్లకు కౌన్సెలింగ్


రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ రంజిత్‌రావు

శాయంపేట : స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ రంజిత్‌రావు హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మండలంలోని రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రౌడీ షీటర్లకు పలు సూచనలు చేసినట్లు చెప్పారు. రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారంలో గొడవలు చేసే ప్రయత్నం చేస్తే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. ఎస్సై జక్కుల పరమేశ్ పాల్గొన్నారు.